Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 89 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




2లో.

# కేటీఆర్‌కు బిగ్ రిలీఫ్



హైదరాబాద్, డిసెంబర్ 20(తెలంగాణ వీణ):

తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరఫు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. ఈ నేపథ్యంలో పై హైకోర్టులో విచారణ జరిగింది. పది రోజుల వరకూ కేటీఆర్ ను అరెస్టు చేయవద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 27వ తేదీకి

● పది రోజుల వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు ● కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు ● హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ ● తదుపరి విచారణను 27కి వాయిదా ● హైకోర్టులో కేటీఆర్ తరఫు లాయర్ల వాదనలు ● సీజన్ 9 వల్ల దాదాపు రూ.700 కోట్లు లాభం ● రేసింగ్ ఒప్పందాన్నిఉల్లంఘించిన కొత్త ప్రభుత్వం ● కొత్త ప్రభుత్వం డబ్బు చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దు ● ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యానికి కారణాలు చెప్పలేదు ● సుప్రీం తీర్పుల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం తగదు ● ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ప్రాథమిక విచారణ జరజాలి ● ప్రజా ప్రతినిధిపై కేసుకు ముందు ప్రాథమిక విచారణ చేయాలి ● ప్రాథమిక విచారణ అవసరమని సుప్రీంకోర్టు చెప్పింది ● సుప్రీంకోర్టు తీర్పులను ఏసీబీ అధికారులు పట్టించుకోలేదు ● ఈ నెల 18న ఫిర్యాదు అందగానే.. 19న ఎఫ్ఐఆర్ నమోదు ● కేటీఆర్ స్వెక్యులేషన్ చేసినట్లు ఎక్కడా పేర్కొనలేదు. ● అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదు ● కానీ, అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టారు ● సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం వాదనలు

## హామీలు మరిపించటానికే తప్పుడు కేసులు

కేటీఆర్‌పై చిల్లర కేసు.. విచారణలో అన్ని తేలుతాయ్ : జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):

ప్రజలకు ఇచ్చిన హామీలను మరిపించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్‌రెడ్డి ఆరోపించారు. తమ నాయకులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ఎన్నో ఎంక్వయిరీలు చేయించారని, అయినా కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు.



5లో

## తొలి అడుగులోనే కేటీఆర్ నైతిక విజయం

మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్20(తెలంగాణ వీణ):



2లో

తొలి అడుగులోనే కేటీఆర్ నైతిక విజయం సాధించారని, అందుకు అభినందనలు తెలియజేస్తున్నానని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హైకోర్టులో కెటిఆర్‌కు అనుకూలంగా పరిస్థితి ఉందని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఇది డొల్ల కేసు అని మొదటి అడుగులోనే స్పష్టమైంది. సీఎం రేవంత్‌రెడ్డి ఫార్ములా-ఈ రేసు అంశంపై అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారు. ఫార్ములా-ఈ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చించాలని కోరితే.. భారాస సభ్యులను సభ నుంచి బయటకు పంపి చర్చించారు. ఫార్ములా-ఈ రేస్‌కు మూడో విడత కింద 50 శాతం నిధులు.. 45 లక్షల పౌండ్లు చెల్లించకపోవడం వల్ల అగ్రిమెంట్ రద్దు చేసుకుంటున్నామని ఏవీవీ కంపెనీ డిసెంబరు 22న దాన కిశోర్‌కు లేఖ రాసింది. 50శాతం నిధులు అంటే కేవలం రూ.45 కోట్లు మాత్రమే. నిధుల చెల్లింపుల్లో ఇర్రెగ్యులారిటీ తప్ప.. ఇల్లీగల్ మాత్రం లేదు.

## తెలంగాణ శాసనసభలో తీవ్ర గందరగోళం

ఈ కార్ రేసింగ్‌పై చర్చకు బిఆర్ఎస్ పట్టు

భూభారతిపై చర్చను అడ్డుకునే యత్నం

స్పీకర్‌పై పేపర్లు చించి విసిరిన సభ్యులు

నిరసన తెలుపుతూ సభ నుంచి వాకౌట్.



వివరాలు 2లో

## భూ[illegible]టింగ్ పట్టించుకోలే

2

▸బిఆర్ఎస్‌ది కచరా గవర్నమెంట్

▸ధరణిని వారి కుటుంబం కోసం తెచ్చారు

▸అసెంబ్లీలో బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ అక్బరుద్దీన్



## బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

ఈ కార్ రేస్‌పై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధం

బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం



2

## భూభారతిపై చర్చించకుండా అడ్డు



4 లో

- బిఆర్ఎస్ సభ్యుల తీరు దారుణం
- ప్రజలు బుద్ధి చెప్పినా మారని వైఖరి
- మండిపడ్డ మంత్రి పొంగులేటి

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## ఏ ఇంట్లోకైనా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా ?



సినీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ వ్యవహారంపై కొంత కాలంగా సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. సెలబ్రిటీలు, సామాన్యులు ఇలా ఎవరి ఇంట్లోకి అయినా అనుమతి లేకుండా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా అనేది ప్రశ్న. ఎవరిదైనా ప్రైవేటు స్థలం లేదా భవనంలోకి ఇతర వ్యక్తులు ప్రవేశించాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చట్టం చెబుతోంది. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 329 ప్రకారం, అనుమతి లేకుండా ఇతరుల భవనాలు, స్థలాల్లోకి చొరబడటం ట్రెస్ పాసింగ్ అనే నేరం కిందకు వస్తుంది. దానికి సందర్భం, కారణాలను బట్టి మూడు నెలలు, ఏడాది వరకు జైలు శిక్ష ఉందని చట్టం చెబుతోంది. ఈ విషయంలో జర్నలిస్టులకు ఎలాంటి మినహాయింపు లేదు. భారతదేశ చట్టాల ప్రకారం జర్నలిస్టులు, సామాన్య పౌరులు అంతా సమానమే. మీడియా వారైనా సరే, ఏ సామాన్యుడి ఇల్లు అయినా, సెలబ్రిటీ ఇల్లు అయినా వారి గోడ దాటి అనుమతి లేకుండా లోపలికి ప్రవేశిస్తే వారిపై ఆ భవన యజమాని కేసు పెట్టవచ్చు. బ్లిక్ పర్సనాలిటీల వ్యక్తిగత వ్యవహారంపై ప్రజలందరికీ ఉత్సాహం ఉంటుంది. అందుకే మీడియా దాన్ని రిపోర్ట్ చేయవలసి వస్తుంది. అదే సందర్భంలో మీడియాపై భౌతిక దాడి సరికాదు. తప్పు చేస్తే చట్టపరంగా వెళ్లాలి అనేది జర్నలిస్టుల వాదన. చొరబడటంలో కూడా చాలా రకాలున్నాయి. ఆయుధాలతో రావడం, రహస్యంగా రావడం, గోడ దూకడం, రాత్రి వేళ రావడం, గేట్లు పగలగొట్టడం.. ఇలా నేరాన్ని బట్టి కేసు తీరు మారుతుంది. ఒకవేళ వేరే వారు అక్కడ గేట్లు పగలగొట్టినా ఆ దారిలో మీడియా వాళ్లు వెళ్ళడం కూడా చట్ట ప్రకారం నేరమే. ఈ స్థలం ఫలానా వారిది ట్రెస్పాసర్స్ విల్ బి ప్రాసిక్యూటెడ్ అని సాధారణంగా కొన్ని ఖాళీ స్థలాల దగ్గర బోర్డులు పెడుతుంటారు. అనుమతి లేకుండా ప్రవేశించిన వారు శిక్షార్హులు అని దీనర్థం. నిబంధన ఇంటికి, ఇతర ప్రైవేటు స్థలాలకు కూడా వర్తిస్తుంది. మీడియా వారికి, సెలబ్రిటీలకు కూడా ఇందులో మినహాయింపు లేదు. కాకపోతే, అమెరికా వంటి దేశాల్లో ఇది అందరూ పాటిస్తారు. మనదేశంలో చట్టాలపై అవగాహన తక్కువ కాబట్టి, ఎక్కువ మంది దీన్ని గౌరవించరు. కానీ, ఎవరైనా గట్టిగా నిలబడి కేసు పెడితే, కచ్చితంగా చొరబాటు చేసిన వారికి శిక్ష పడుతుంది అంటున్నారు న్యాయనిపుణులు. అంతేకాదు, తమ స్థలం లేదా భవనంలోకి చొచ్చుకు వస్తున్న వారిని ఆపే హక్కు కూడా ఆ స్థల యజమానులకు ఉంటుంది. అయితే దాని అర్థం భౌతిక దాడులు చేయవచ్చని కాదు. వారిని ప్రవేశించకుండా ఆపవచ్చు అని మాత్రమే చట్టం చెబుతోంది. సాధారణంగా దొంగతనం కోసం, దాడులు చేయడం కోసం, ఆక్రమణ కోసం ఎవరైనా ప్రాపర్టీలోకి వస్తే ట్రెస్పాసింగ్ కేసులు పెడతారు. కానీ మాట్లాడటం కోసం, సమాచారం కోసం, లేదా అసలు ఏ ఉద్దేశం లేకుండా ఊరికే ఇతరుల స్థలంలోకి వెళ్లినా కేసు పెట్టవచ్చా అంటే అవుననే చెబుతోంది చట్టం. అంటే ఇక్కడ చొరబాటుదారుని లక్ష్యం ముఖ్యం కాదు. కాకపోతే ఉద్దేశాన్ని బట్టి శిక్ష తీవ్రత మారవచ్చు. కానీ, అసలు ఏ చెడు ఉద్దేశం లేకుండా వెళ్లినా నేరం నేరమే.ఎందుకంటే, రేపు ఎవరో ఒకరు నీ ఇంటి ముందుకు వచ్చి కూర్చుంటారు. నాకే ఉద్దేశమూ లేదు. ఊరికే మీ ఇంటి ముందు నుంచుంటా అంటే చెల్లదు కదా? బోర్డు పెట్టినా, పెట్టకపోయినా, ప్రతి ప్రైవేటు ఆస్తి మీద యజమానికి హక్కు సహజంగా ఉంటుంది. శివసేన నాయకుడు ఉద్ధవ్ ఠాక్రే జర్నలిస్టులపై 2020లో ఈ తరహా కేసు పెట్టించారు. తన నివాసంలోకి అక్రమంగా చొరబడ్డారు అంటూ రిపబ్లిక్ టీవీ రిపోర్టర్, కెమెరా పర్సన్, ఆ బండి నడిపిన డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. అలాగే 2018లో చెన్నైలోని ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థను వీడియో తీస్తున్న ఇద్దరు ఫ్రెంచ్ జర్నలిస్టులపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అంటే ఈ విషయంలో ఎవరికీ మినహాయింపులు లేవని స్పష్టమవుతోంది. చట్ట ప్రకారం పోలీసులు కూడా ప్రైవేటు ప్రాపర్టీలోకి వెళ్లడానికి స్పష్టమైన కారణం ఉండాలి. ఒకటి వారికి ఎవరైనా ఫిర్యాదు చేసి ఉండాలి లేదా, వారికి అక్కడ తీవ్రమైన నేరం, తక్షణం ఆపించాల్సిన నేరం జరుగుతోందన్న కచ్చితమైన సమాచారం వచ్చి ఉండాలి, లేదా కోర్టు లేదా ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన సమాచారం వచ్చి ఉండాలి. అప్పుడే మాత్రమే పోలీసులు ప్రైవేటు ప్రాపర్టీలోనికి అడుగు పెట్టగలరు. అయితే భారతదేశంలో చాలా వరకు ఈ చట్టం మీద అవగాహన లేకపోవడం, అవగాహన ఉన్న వారు కూడా పోలీసులతో అనవసర గొడవ ఎందుకు అనుకుని ఊరుకోవడం సహజంగా కనిపిస్తుంది. ఇక, చొరబడటం మాత్రమే కాదు ఒక వ్యక్తి వెంటపడటం, వెంబడించడం కూడా శిక్షార్హమైన నేరమే. తరచూ వెంటబడటం, ఎక్కడకు వెళ్లినా వెనకాలే వెళ్లడం వంటివి చట్ట ప్రకారం స్టాకింగ్ అనే నేరం కిందకు వస్తాయి. అయితే విస్తృతమైన ప్రజాప్రయోజనం ఇమిడి ఉన్న అంశాల్లో కొన్ని సార్లు మీడియా వెళ్లాల్సి రావచ్చు. అప్పుడు కూడా అది చట్ట వ్యతిరేకమే అయినప్పటికీ విస్తృతమైన ప్రజాప్రయోజనం ఉంది కాబట్టి దాన్ని వెలికితీయడానికి కాస్త రిస్క్ తీసుకోవడం అవసరం అనే వాదన చేయచ్చు. కానీ, అప్పుడు కూడా అది అంతగా ప్రజాప్రయోజనంతో ముడిపడింది అవ్వడం, అందులో కూడా వ్యక్తుల ప్రైవసీకి భంగకరం కాని రీతిలో వ్యవహరించడం లాంటి అంశాలు ముడిపడి ఉంటాయి. చీటికి మాటికీ ఎక్కడ పడితే అక్కడికి మైకులు తీసుకుని దూసుకువెళ్లే అధికారం సాధారణ ప్రజలకు ఎలా ఉండదో మీడియాకు కూడా ఉండదు. దాదాపు పదేళ్ళ క్రితం చిరంజీవి ఇంట్లో ఒక ప్రైవేటు కార్యక్రమం జరిగినప్పుడు ఒక ఇంగ్లీషు పత్రిక ఫోటోగ్రాఫర్ గోడదూకి ఆ కార్యక్రమం లోపలికి వెళ్లారు. అప్పుడు అతనిపై పవన్ కళ్యాణ్ భౌతిక దాడి చేశారు. తరువాత ఫిలిం చాంబర్ లో సినిమా పెద్దలు ఆ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. తాజాగా మోహన్ బాబు ఇంటిలోకి మీడియా వెళ్లింది. ఆయనా దాడి చేశారు. ఈ మధ్య ఒక తెలంగాణ నార్కొటిక్స్ అధికారిని ఇంటర్వ్యూ ఇవ్వమంటూ ఒక మహిళా జర్నలిస్టు మీదమీదకు వెళ్లిన ఘటన కూడా ఇటువంటిదే. చిరంజీవి ఘటన సమయంలోనూ ప్రైవసీ అనే అంశం చర్చకు వచ్చింది. మీడియా కూడా తనకున్న పరిమితులు తెలుసుకోవాలి. అందరి ప్రైవసీని మీడియా గౌరవించాల్సిందే. దాన్ని ఉల్లంఘించే హక్కు లేదు. మీడియా కూడా తన పరిమితులు తెలుసుకుని, అక్కడ ఏం జరుగుతోందో చెప్పవచ్చు. రిపోర్ట్ చేయవచ్చు. కానీ ఆవేశపూరిత పరిస్థితులు కుటుంబంలో ఉన్నప్పుడు మధ్యలోకి వెళ్లకూడదు. మీడియా ఆవేశంలో వెళ్లడం పొరబాటు అనిపిస్తుంది. కానీ దానికి ప్రతిగా భౌతిక దాడి చేయడం కూడా సరికాదు. కొందరు అవగాహన లేని మీడియా ప్రతినిధులు అత్యుత్సాహం చూపుతుంటారు. జర్నలిజంలో ఏబీసీడీలు, పాత్రికేయ విలువలు, ఏం చేయాలి, ఏం చేయకూడదు వంటివి తెలియని వారు మీడియాలోకి రావడం వల్ల కూడా సమస్య వస్తోంది. గత కొన్ని రోజులుగా సినీ నటుడు మోహన్ బాబు ఆయన కుమారుడు మనోజ్‌కు మధ్య వివాదం తలెత్తింది. జల్‌పల్లిలోని ఇంట్లోకి తనను రానివ్వలేదంటూ మంచు మనోజ్ మీడియా తీసుకుని ఆ ఇంటివద్దకు వెళ్లారు. అదే సమయంలో సెక్యూరిటీ మనోజ్ దంపతులను లోపలికి అనుమతించలేదు. ఈ క్రమంలోనే మనోజ్ గేటు బద్దలుకొట్టి ఇంట్లోకి వెళ్లారు. అక్కడే ఉన్న మోహన్‌బాబును ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. ఆయన ఆగ్రహాని గురయ్యారు. అతని మైక్‌తోనే మీడియా ప్రతినిధిని కొట్టారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే తనపై నమోదైన కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు మోహన్ బాబు. గురువారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. అనంతరం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

మొదటి పేజీ తరువాయి

# కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదులు హోరాహోరీగా వాదనలు వినిపించారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు లాయర్ సుందరం వాదించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో స్పాన్సర్ వెనక్కి జరిగినప్పుడు... ఈవెంట్ నిర్వహించకపోతే హైదరాబాద్ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందనే ఈ నిర్ణయం జరిగిందని కేటీఆర్ తరపు లాయర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 18 నాడు ఫిర్యాదు వస్తే 19 నాడు %ఖీ×=% చేశారు... ఎలాంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండా %ఖీ×=% చేశారన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో అక్రమాలు జరిగినట్టు ప్రాథమిక దర్యాప్తు లేదని వాదించారు. 2023 అక్టోబర్ లో చేసుకున్న అగ్రిమెంట్ పరకారమే %ఖీజుూ% కి చెల్లించారని.. అగ్రిమెంట్ ప్రకారం చెల్లింపులు చేస్తే ఉల్లంఘన ఎలా అవుతుందని కేటీఆర్ తరపు లాయర్ ప్రశ్నించారు. పబ్లిక్ సర్వెంట్ నేర పూరిత దుష్ప్రవర్తన చేస్తే పీసీ యాక్ట్ పెట్టాలి.. కానీ ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో క్రిమినల్ మిస్ కాండక్ట్ నేర (పూరిత దుష్ప్రవర్తన) ఎక్కడ జరగలేదు..13(1)%ఖు%, 409 అనే సెక్షన్ లు వర్తించవన్నారు. 2024 లో ఖచ్చితంగా నిర్వహించాలనే ఈ చెల్లింపులు జరిగాయి..కాంగ్రెస్ ప్రభుత్వం %ఖీజుూ% కు మిగతా డబ్బులు చెల్లించేందుకు నిరాకరించిందన్నారు. ప్రాథమిక దర్యాప్తు జరపకుండా కేసు రిజిస్టర్ చేయడం చట్ట విరుద్దమనిఅఫెన్స్ జరిగిందని తెలిసాక మూడునెలల లోపే కేసు రిజిస్టర్ చేయాలన్నారు. 11నెలల తర్వాత కేసు నమోదు చేశారు ..లలిత కుమార్ వర్సెస్ యూపీ కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్ ఈ కేసులో వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్ రిసింగ్ నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25నే ఒప్పందం జరిగిందని.. సీజన్ 9 లో 110 కోట్ల రూపాయల లాభం వచ్చిందని తెలిపారు. సీసన్ 10 కోసం ఓ సంస్థ తప్పుకుంది...దీంతో ప్రభుత్వం ప్రమోటర్ గా ఒప్పందం కుదుర్చుకుందన్నారు. పాత ఒప్పందానికి కొనసాగింపుగా కొత్త ఒప్పందం జరిగిందని.. ఎన్నికల కోడ్ ఉల్లగించారనడానికి ఎలాంటి అధారాలు లేవన్నారు. ప్రొసీజర్ పాటించలేదు అనడం సరైంది కాదన్నారు. ఈ విషయంలో కేటీఆర్ లబ్ది పొందేలదన్నారు. ప్రాథమిక విచారణ జరిగాకే కేసు నమోదైందని అడ్వకేట్ జనరల్ తెలిపారు. రెండు నెలల క్రితం %హీూఖణ% చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ ఫిర్యాదు చేశారని.. విచారణకు గవర్నర్ కూడా అనుమతించారని కోర్టుకు తెలిపారు. దానికి సంబంధించిన పేపర్లు ఉన్నాయా అని అడిగిన న్యాయమూర్తి.. ఏజీ ఆ పత్రాలు అందించారు. %ఖీఐతీ% ద్వారానే దర్యాప్తు జరుగుతుందని...ప్రతి విషయం %టఐతీ% లో ఉండదు.దర్యాప్తులో అనేక విషయాలు బహిర్గత మవుతాయన్నారు. దర్యాప్తులో ఈ కేసులో భాగస్వామ్య లైన వాళ్ళ పేర్లు బయటకు వస్తాయని.. విదేశీ కంపెనీకి ప్రజధనం బదిలీ అయ్యింది ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది అత్యవసర పిటిషన్ విచారణ కాదన్నారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం, ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. ఈ కేసుకు అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు వర్తించవని అన్నారు. 'ఈ కేసుకు ముఖ్యంగా 13(1)(%ఖ%), 409 సెక్షన్లు వర్తించవు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అనేందుకు ఆధారాలు లేవు. ప్రొసీజర్ పాటించలేదనడం సరికాదు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రాథమిక విచారణ లేకుండా కేసు పెట్టారు. ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయి. కార్ రేస్ నిర్వహణకు 2022 అక్టోబర్ 25న ఒప్పందం జరిగింది. సీజన్ 10 నిర్వహణకు స్పాన్సర్ వెనక్కు తగ్గారు. రేస్ నిర్వహణలో ఇబ్బందుల నివారణకే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇబ్బందులు రాకూడదనే హెచ్ఎండీఏ చెల్లింపులు చేసింది.' అని పేర్కొన్నారు. 'సీజన్ 9 వల్ల దాదాపు రూ.700 కోట్లు లాభం వచ్చింది. ఆర్థికశాఖ అనుమతి లేదని ఏసీబీ అధికారులు పేర్కొంటున్నారు. కార్ రేసింగ్ ఒప్పందాన్ని కొత్త ప్రభుత్వం ఉల్లంఘించింది. కొత్త ప్రభుత్వం డబ్బు చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దైంది. ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యానికి కారణాలు చెప్పలేదు. సుప్రీం తీర్పుల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం తగదు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ప్రాథమిక విచారణ అవసరమని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయి. వాటిని ఏసీబీ అధికారులు పట్టించుకోలేదు. ప్రజా ప్రతినిధిపై కేసుకు ముందు ప్రాథమిక విచారణ చేయాలి. ఈ నెల 18న ఫిర్యాదు అందగానే.. 19న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేటీఆర్ స్పెక్యులేషన్ చేసినట్లు ఎక్కడా పేర్కొనలేదు. అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదు. కానీ, అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టారు.' అని కేటీఆర్ తరపు లాయర్ సుందరం వాదించారు. అటు, ఈ వ్యవహారంపై ప్రభుత్వం తరపున ఏజీ వాదనలు వినిపించారు. ఎఫ్ఐఆర్ నమోదు ప్రాథమిక అంశం మాత్రమేనని.. అందులో పేర్కొన్న అంశాలే అంతిమం కాదని అన్నారు. 'ఏసీబీ అధికారులు దర్యాప్తులో తేలే విషయాల ఆధారంగా సెక్షన్లు చేరుస్తారు. 2 నెలల క్రితమే కేసు నమోదుకు నిర్ణయించారు. దీనిపై గవర్నర్ నిర్ణయానికి పంపారు. ఆయన ఆమోదించాకే కేసు నమోదు చేశారు. ఫార్ములా సంస్థకు విదేశీ కరెన్సీలో డబ్బు చెల్లించారు. దీంతో హెచ్ఎండీఏపై అధిక భారం పడింది. విదేశీ కరెన్సీలో చెల్లింపు కోసం ఆర్బీఐ అనుమతి తీసుకోలేదు. ఆర్థిక శాఖ అనుమతి కూడా తీసుకోలేదు.' అని ఏజీ పేర్కొన్నారు. ఈ క్రమంలో గవర్నర్ అనుమతి కాపీని కోర్టు అడగడంతో ఏజీ అందజేశారు. కాగా, చెల్లింపుల్లో కేటీఆర్ పాత్ర ఏంటని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. ఎఫ్ఐఆర్ నమోదు దర్యాప్తు కోసమేనని.. కేటీఆర్ పాత్ర ఏంటో దర్యాప్తులో తేలుతుందని ఏజీ తెలిపారు. ఈ వ్యవహారంలో రూ.56 కోట్లకు పైగా చెల్లింపుల్లో నిబంధన ఉల్లంఘన జరిగిందని ఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు.

మొదటి పేజీ తరువాయి

# తెలంగాణ శాసనసభలో తీవ్ర గందరగోళం

హైదరాబాద్,డిసెంబర్20(తెలంగాణ వీణ): తెలంగాణ శాసనసభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఫార్ములా ఈ-రేసుపై ఏసీబీ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ భారాస ఎమ్మెల్యేలు చర్చకు పట్టుబట్టారు. ఈ క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం, తదితర పరిణామాలతో సభలో గందరగోళం ఏర్పడింది. దీంతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. ఫార్ములా ఈ-రేసుపై ఏసీబీ కేసు నమోదు చేయడం.. దీనిలో ఏ-1గా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేరును చేర్చడంపై ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభలో నిరసన వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు పట్టుబట్టారు. దీంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి బిల్లుపై ప్రభుత్వం చర్చకు సిద్ధమైన నేపథ్యంలో తర్వాత నిర్ణయం తీసుకుందామని భారాస సభ్యులను ఉద్దేశించి చెప్పారు. ఫార్ములా ఈ-రేసు అంశం ఒక వ్యక్తికి సంబంధించినదని.. భూ భారతి బిల్లు రాష్ట్ర ప్రజలకు చెందినదని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు భారాస సభ్యులు యత్నించారు. వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. దీంతో పలువురు భారాస ఎమ్మెల్యేలు పేపర్లు చించి సభాపతి వైపు విసిరారు. అదే సమయంలో కొందరు కాంగ్రెస్ సభ్యులు పేపర్లు చించి భారాస వైపు విసరడంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అంతకుముందు భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసెంబ్లీ జరుగుతున్న సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారు. కేటీఆర్‌ను అప్రతిష్ఠ పాల్జేసి భారాసను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. ఈ అంశంపై రకరకాల లీకులు ఇస్తున్నారు. మేం ఎలాంటి తప్పు చేయలేదు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా ఈ-రేసుపై నిర్ణయం తీసుకున్నాం. మేం తప్పు చేశామంటున్నారు.. దీనిపై సభలో చర్చించి ఆ తప్పేంటో చెప్పాలి. పెట్టింది అక్రమ కేసు కాకుంటే వెంటనే సభలో చర్చించాలి. మేం తప్పు చేయలేదని కేటీఆర్ చెప్పారు. ఈ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తే సహకరిస్తాం'అని హరీశ్‌రావు అన్నారు. అయితే స్పీకర్ వారిని వారించినా వినలేదు. భూభారతిపై చర్చకు పల్లా రాజేశ్వర్ రెడ్డికి అవకాశం ఇచ్చినా మాట్లాడలేదు. అనంతరం నినాదాలు చేస్తూ శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. ఫార్ములా ఈ రేసుపై చర్చ జరపాలని బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీలో పట్టుబట్టారు. కానీ ప్రభుత్వం దానికి అనుమతించకపోవడంతో వారు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ప్రపంచస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచే లక్ష్యంతో హైదరాబాద్ నగరానికి ఫార్ములా ఈ కారు రేసింగ్‌ను కేటీఆర్ తీసుకొస్తే.. ఆయనపై అక్రమ కేసులు పెట్టడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ అంశంపై చర్చకు పెడితేనే నిజానిజాలు ప్రజలకు తెలుస్తాయని పేర్కొన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఫార్ములా ఈ కారు రేసింగ్‌పై చర్చకు అనుమతించకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ క్రమంలోనే సభ నుంచి వాకౌట్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

# తొలి అడుగులోనే కేటీఆర్ నైతిక విజయం

రేసింగ్ నిర్వహించిన సంస్థకు హెచ్ఎండీఏ నుంచి చెల్లింపులు జరిగాయి. ఫార్ములా రేసింగ్ నిర్వహించేందుకు 192 దేశాలు పోటీపడ్డాయి. రేసింగ్ కోసం మొదటి దఫాలో రూ.30కోట్లు ఖర్చు పెడితే జీఎస్టీ రూపంలో రాష్ట్ర ఖజానాకు రూ.71 కోట్లు వచ్చింది. మూడో విడతలో రూ.45 కోట్లు చెల్లిస్తే.. రాష్ట్రానికి రూ.600 కోట్ల లాభం వచ్చేది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వల్ల తెలంగాణ ప్రతిష్ఠ పెరిగింది. తమిళనాడు ప్రభుత్వం ఫార్ములా-4 నిర్వహించి రూ.140 కోట్లు ఖర్చు పెట్టింది. చంద్రబాబు ప్రభుత్వం రూ.120 కోట్లు ఖర్చు పెట్టి ఆఫ్రో-ఏసియన్ గేమ్స్ నిర్వహించింది. గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు కొనసాగొద్దని, సభలో కేటీఆర్ నిలదీయకుండా ఉండాలని అక్రమ కేసులు పెడుతున్నారు. రేవంత్‌రెడ్డి చర్యల వల్ల రాష్ట్ర పరపతి, ఇమేజ్ దెబ్బతింటోంది. తన ఏడాది పాలనా వైఫల్యం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు గిమ్మిక్కులు చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి కుటుంబం అవినీతిని ఎప్పటికప్పుడు కేటీఆర్ బయటపెడుతున్నారు. రేవంత్‌రెడ్డి చర్యల వల్ల రాష్ట్రంలో స్థిరాస్తి రంగం కుదేలైంది. మాకు కోర్టుల మీద నమ్మకం ఉంది. అక్రమ కేసులకు భయపడేది లేదు. ఫార్ములా రేసింగ్ కేసు వివరాలు ఈడీ అడిగిందని వార్తల్లో చూశాను. నిన్న నమోదు అయిన కేసులో వెంటనే ఈడీ జోక్యం వెనుక మతలబు ఏంటి? కాంగ్రెస్, భాజపా దోస్తానా స్పష్టంగా అర్థమవుతోంది. కుట్రలు చేసి కేటీఆర్‌ను జైలులో పెట్టడమే రేవంత్‌రెడ్డి లక్ష్యం. అసెంబ్లీలో చర్చ పెడితే కేసు డొల్లతనం బయటపడుతుంది' అని హరీశ్‌రావు అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# భూములపై ఆడిటింగ్ చేయాలన్న పట్టించుకోలే

హైదరాబాద్,డిసెంబర్20(తెలంగాణ వీణ): ధరణి ఓ కుటుంబం కోసం తెచ్చిందని, దాంతో ప్రజలు ఎలాంటి లబ్ది పొందలేదని ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించడంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భారాస సభ్యుల తీరును ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తప్పుబట్టారు. ఈ రోజు సభలో జరిగింది పదేళ్ల భారాస పాలనను తెలియజేస్తోందని వ్యాఖ్యానించారు. సభ్యులు ప్రజల సమస్యలు ప్రస్తావించేందుకు సభకు వస్తారని.. ఇలా ఆందోళన చేసేందుకు కాదన్నారు. పదేళ్ల భారాస పాలన.. కచరా గవర్నెన్స్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.'ఇవాళ సభలో జరిగింది భారాస సంస్కృతికి నిదర్శనం. భారాస సభ్యులకు కేసీఆర్ బోధించింది ఇదేనా? ధరణి.. ఒక కుటుంబం కోసం.. ఒక పార్టీ కోసమే తెచ్చారు. భూముల ఆడిటింగ్ జరగాలని పదేళ్లుగా డిమాండ్ చేస్తున్నా. నా డిమాండ్‌ను భారాస ఏనాడూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా భూముల ఆడిటింగ్ చేయాలి' అని అక్బరుద్దీన్ కోరారు. సభలో చర్చ కొనసాగుతుండగానే భారాస సభ్యులు వాకౌట్ చేశారు. సభలో భారాస సభ్యుల తీరు ఏమాత్రం బాగోలేదని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భారాస నేతలు పదేళ్ల పాటు తెలంగాణ ప్రజల గొంతు నొక్కేశారని మండిపడ్డారు. 'మా గొంతు నొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? తప్పుడు కేసు పెట్టారని కేటీఆర్ భావిస్తే నిరాహార దీక్ష చేయవచ్చు కదా?అలా చేస్తే కనీసం సానుభూతి అయినా వస్తుంది' అని కూనంనేని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

హైదరాబాద్, డిసెంబర్ 20(తెలంగాణ వీణ): తెలంగాణలో ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో సంచలనం రేకెత్తిస్తోంది. గత 2 రోజులుగా ఈ వ్యవహారం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా, తెలంగాణ అసెంబ్లీలో ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ వ్యవహారంలో చర్చించేందుకు రావాలన్న కేటీఆర్ సవాల్‌పై స్పందించారు. ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని కేటీఆర్ ఇంతకాలం ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. 'ఈ కార్ రేస్ ప్రతినిధులు వచ్చి నన్ను కలిశారు. రూ.600 కోట్లు పెండింగ్ నిధులు రావాల్సి ఉంది. ఇవ్వమని అడిగారు. మీరు ఊ.. అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఎఫ్ఈవో ప్రతినిధులు వచ్చి కలిసిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.' అని రేవంత్ వెల్లడించారు. 'హెచ్ఎండీఏ ఖాతాలోని రూ.కోట్ల నిధులు లండన్‌లోని కంపెనీకి నేరుగా ఎలా వెళ్తాయి.?. నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ.600 కోట్లు. మిగతా డబ్బు కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఓఆర్ఆర్ అమ్మినా.. హెచ్ఎండీఏ నిధులు కాజేసినా.. అడగవద్దన్నట్లు మాట్లాడుతున్నారు. నేను జాగ్రత్త పడడం వల్ల రూ.450 కోట్లు మిగిలాయి. ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై ఏసీబీ విచారణ సాగుతోంది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సాగుతోంది కాబట్టి ఎక్కువ వివరాలు వెల్లడించలేను. న్యాయపరంగా చిక్కులు లేకుంటే ఈ వ్యవహారంపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం. అవసరమైతే బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం. రూ.55 కోట్లు చిన్న విషయం కాదు.' అని రేవంత్ పేర్కొన్నారు. కాగా, ఈ ఫార్ములా కార్ రేస్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలన కలిగిస్తోంది. దీనికి సంబంధించి కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేయగా.. అసలది కేసే కాదని.. ఇది ఓ చిల్లర కేసని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఫార్ములా వన్ ఈ కార్ రేస్ వ్యవహారంపై సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. అయినా ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. 'హైదరాబాద్‌ను ఇన్నోవేషన్, రీసెర్చ్, మ్యానుఫాక్చరింగ్ హబ్ కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్ రేస్ నిర్వహించాం. తాము తొలుత ఫార్ములా - 1తో సంప్రదిస్తే వారు రామన్నారు. ఎన్నో తంటాలు పడి ఒప్పించాం. 2023లో ఫిబ్రవరిలో మేము నిర్వహించిన రేస్ చూసి కేంద్ర మంత్రులు, బడా పారిశ్రామిక వేత్తలు సైతం మెచ్చుకున్నారు. రేవంత్ సర్కార్ కుంభకోణం, లంబకోణం అని కేబినెట్‌లో ఏదో సాధించినట్లు లీకులిస్తున్నారు.' అని మండిపడ్డారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

# ఆధునిక ప్రపంచంలో గణితశాస్త్రం

## : అప్లికేషన్‌లు మరియు సవాళ్లు: పై రెండు రోజుల జాతీయ సదస్సు..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ , మాథెమాటిక్స్ విభాగం ఆధునిక ప్రపంచంలో గణితశాస్త్రం: అప్లికేషన్‌లు మరియు సవాళ్లు అంశం పై రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైనది. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అథితులుగా ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫసర్ జి. నరేష్ రెడ్డి పాల్గొన్నారు. సదస్సు ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రామానుజన్ జయంతి సందర్భంగా మాథెమాటిక్స్ విభాగం లో నిర్వహిస్తున్న జాతీయ సదస్సును నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. రామానుజన్ కనుగొన్న థెరిస్స్ వల్లనే ఈనాటి కంప్యూటర్ సైన్స్ విప్లవతన మార్పులకు నాంది అయినది. కామర్స్ లో సైతం మాథెమాటిక్స్ అప్లికేషన్ ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఉదాహరణకు క్యాపిటల్ మార్కెట్. మాథమెటిక్స్ విద్యార్థులు అన్నింటిలో చురుగ్గా ఉంటారని, నేటి విద్యార్థులు బేసిక్ మాథ్స్ అప్లికేషన్ లో పట్టు సాధిచాలని, అదేవిదంగా గణితంలో గొప్ప పరిశోదలను చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సదస్సులో అతిధి గా యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ పద్మావతి పాల్గొని రామానుజన్ గొప్పతనం గురించి అదేవిదంగా మహిళా మాథెమటియాన్స్ తయారు కావాలని కోరారు. అనంతరం అథితులు సావనీర్ విడుదల చేసారు. ఈ సదస్సులో ఓయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రభాకర్ మరియు సదస్సు కన్వీనర్ ప్రొఫసర్ కృష్ణ రెడ్డి ,సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ నాగరాజు, సదస్సు కో-



కన్వీనర్ ప్రొఫసర్ హరిసింగ్, సీనియర్ ప్రొఫసర్ కిషన్, ప్రొ. సురేందర్ రెడ్డి,బి ఒ ఎస్ ప్రో. ధనలక్ష్మి మరియు ప్రొ,ఫనీంద్ర , ప్రొ.కిరణ్ , ప్రొ. వెంకట్ లక్ష్మి , ప్రొ. శ్రీనివాస్ మరియు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు






# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా మనువాద వాక్యాలను ఖండించుదాం

**తెలంగాణ వీణ, చేగుంట**

మాలల హక్కుల సాధన సమితి చేగుంట మండల అధ్యక్షులు ఎగ్గడి నర్సింలు మండిపడ్డారు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను పార్లమెంటు సాక్షిగా అవమానించారని ఎగతాళి చేసి ఆయనను అవమానించాలని చూస్తే సహించేది లేదు అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసిన మహా మేధావిని భారత పౌరులందరికీ స్వాతంత్ర్య స్ఫూర్తి రగిలించిన సాటిలేని రాజకీయ మేధావి అట్టడుగు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక న్యాయానికి పత్రిక అంబేద్కర్,అంబేద్కర్ అన్నప్పుడల్లా మనసు సంతోషంగా ఉంటుంది అమిత్ షా వాక్యాలను మాల మహానాడు ఖండిస్తున్నాం,అన్నారు,



# పేదలకు అండగా ఉంటాం

## మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్,

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి మౌలానా మనుమరాలు వివాహానికి 50 కిలోల బియ్యం అందజేసిన చేగుంట గ్రామ మాజీ సర్పంచుల ఫోరంఅధ్యక్షుడు మంచు కట్ల శ్రీనివాస్ మెదక్ జిల్లా చేగుంట పట్టణంలో తన వంతుగా సహాయంగా ఈరోజు ఆ నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు ఇట్టి కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్,చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి,మురాడి రవి,ఎండి నజీర్, ఎండి షాదుల్లా, గుండవైన సురేష్, తదితరులు పాల్గొన్నారు,



# జై జవాన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ స్వాధీనం చేసుకోకుండా దోబూచులాడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**తెలంగాణవీణ, కాప్రా :**

కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ నుస్వాధీనం చేసుకోకుండా దోబూచులాడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై గతంలో ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదు చేస్తే అధికారులు స్పందించి షాపింగ్ కాంప్లెక్స్ ను స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారని, ప్రస్తుతం కల్లబొల్లి కబుర్లు చెబుతూ మాటలు చెబుతూ దాటవేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఉప్పల్ నియోజకవర్గ కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో 2013లో అప్పటి ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధులతో నిర్మించబడిన షాపింగ్ కాంప్లెక్స్ లో 10 కమర్షియల్ షెటర్స్ పై అద్దె రూపంలో వస్తున్న ఆదాయం జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కోల్పోతుందని ఆయన తెలిపారు. ఈ విషయమై గతంలో ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దీంతో




ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం నుంచి తక్షణమే కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ద్వారా జై జవాన్ కాలనీ వారి నుండి 10 షాపింగ్ కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. ఈ విషయంలో తదుపరి నివేదికను జిహెచ్ఎంసి ఎస్టేట్ ఆఫీసర్ కు సమర్పించాలని సూచించినట్లు తెలిపారు. నాటి నుంచి నేటి వరకు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు జై జవాన్ కాలనీలోని 10 కమర్షియల్ షట్టర్లను స్వాధీనం చేసుకోవడంలో అనేక రకాల కారణాలు చెబుతూ వాయిదా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఆదేశించి రెండు నెలలు కావస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు గగన్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని, తద్వారా వస్తున్న అద్దెలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి నిర్మించిన కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ లోని మడిగల అద్దె నెలకు సుమారు రూ. 50 నుంచి 60 వేలు వసూళ్లు అవుతుందని తెలిపారు. గత 11 సంవత్సరాల నుండి జిహెచ్ఎంసి కోల్పోతున్న ఆదాయాన్ని ఇప్పటికైనా కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు గత ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ధ్రువీకరణ పత్రాలతో పాటు కాప్రా డిప్యూటీ కమిషనర్ పంపిన లేఖతో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం తీసుకొని తక్షణమే షాపింగ్ కాంప్లెక్స్ స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబర్తి కి వినతి - మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి.**

జిహెచ్ఎంసి కమీషనర్ ఇలాంబర్తి ని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ కలిసి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి ఎక్సటెన్షన్ నాలా , సఫిలగూడ బేబీ పాండ్ (వినాయకుని నిమర్జనం చేసే ప్రదేశం ) లోతు విస్తరణకు నిధులు మంజూరు చేయాలని తెలిపారు సానుకూలంగా స్పందించిన కమీషనర్ త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ శ్రావణ్ తెలిపారు







# దమ్మాయిగూడ మున్సిపల్ అభివృద్ధే ధ్యేయం - చైర్పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్

**తెలంగాణవీణ, కీసర :**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ ఛైర్పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఛైర్ పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కీసరలో ప్రభుత్వం కేటాయించబడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు, మిషన్ భగీరథ పైపులను వేయుటకు రూ. 5 లక్షల నిధులు, ఇంజినీర్ విభాగం కోసం యుపిఎస్ కొనుగోలుకు రూ. లక్ష, దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని భూగర్భ డ్రైనేజీ నిర్వహణకు రూ. లక్ష, కీసర బీసీ గురుకుల పాఠశాల వద్ద వీధి దీపాల మరమతు, అవసమైన చోట లైట్ల ఏర్పాటుకు రూ. 5 లక్షలు, స్టేషనరి , జిరాక్స్ కొరకు రూ. 90,500, కుందన్ పల్లి రామలింగేశ్వర కాలనీలో ఉన్న నర్సరికి ఫ్రీ కాస్ట్ కాంపౌండ్ వాల్, గ్రీన్ బడ్జెట్ నుండి రూ. 15 లక్షల కేటాయింతో పాటు పలు అంశాలకు కౌన్సిల్ తీర్మానం చేసింది. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ని ప్రజలకు మెరుగైన మౌళిక వసతులను కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగమణి, డి ఈ ఈ బాల మురళి, మేనేజర్ ఎ వెంకటేశం, కౌన్సిలర్లు రామారం శ్రీహరి గౌడ్,నాను నాయక్, నాగాయపల్లి సుజాత, కొత్త హేమలత, మంగల్ పురి వెంకటేష్, కొత్తసురేఖ, వరగంటి వెంకటేష్, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, ముప్ప శ్రీలత, గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ, వసుపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహారెడ్డి, మోర మౌనిక, కోఆప్షన్ సభ్యులు, వడియాల రజిని, వహిదా బేగం, కందాడి చెన్నారెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి వినతి
### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న మంచినీటి ఎద్దడి నివారించాలని కోరుతూ ఖైరతాబాద్ జలమండలి ఎండి అశోక్ రెడ్డిని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, బిహారి బస్తి తదితర ప్రాంతాలలో మహేంద్ర హిల్స్ రిజర్వాయర్ నుండి 2 %ఎశ్రీ% నీటిని రోజు విడిచి రోజు సరఫరా చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి నీటి సరఫరా మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## క్రిస్మస్ వేడుకలని ప్రారంభించిన సెయింట్ థామస్ హైస్కూల్ రెవరెండ్ ఫాదర్ సాజి బాబు
### ఆకర్షణీయంగా ఏసుప్రభు పుట్టిన విధానం, క్రిస్మస్ చెట్టుని తయారుచేసిన విద్యార్థినీ విద్యార్థులు

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి.**

మల్కాజ్గిరి డివిజన్ పరిదిలో ఉన్న సెయింట్ థామస్ హైస్కూల్ ప్రిన్సిపల్ రెవరెంట్ ఫాదర్ సాజి బాబు ఆధ్వర్యంలో ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులనీ నాలుగు విభాగాలుగా విభజించి అందులోనీ ఒక్కొక్క విభాగానికి ఎరుపు, నీలం, ఆకుపచ్చ, పసుపు వర్ణాల దుస్తులు ధరింప చేసి విద్యార్థిని విద్యార్థులని చిన్ననాటి ఏసుప్రభువు ఏ విధంగా సుందరంగా ఆకర్షనీయంగా ఉండిన ప్రతిమని స్కూల్ యొక్క విద్యార్థిని, విద్యార్థుల అలంకరణ ఆ విధంగా కొట్టి వచ్చిందన ఫాదర్ తెలియజేశారు. అదేవిధంగా ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ఏసుప్రభు పుట్టిన స్థలమైన బెత్లెహేములో ఒక గొర్రెకాపరి స్థలం యొక్క అందమైన జనన ప్రతిమలని , తల్లిదండ్రులతో పాటు గొర్రెలు, స్థానికుల ఆనందదాయకమైన ఏసుప్రభు జననాన్ని వీక్షిస్తున్న తీరు అంతేకాకుండా క్రిస్మస్ ట్రీ యొక్క సుందర అలంకరణ బహుబాగుగా అలంకరించిన విద్యార్థుల యొక్క శ్రమ చాలా సంతోషకరంతో పాటు ప్రతి ఒక్కరికి కంటికి అద్దంలా ఇది నిజమైన ఏసుప్రభు జన్మస్థానంఘ ఉన్నదని అంతేకాకుండా నేడు క్రిస్మస్ వేడుకలలో భాగంగా వాటిని ప్రదర్శించటం చాలా ఆనందంగా ఉందని స్కూల్ టీచర్లు, సిబ్బందితో పాటు ఫాదర్ ప్రశంసల్ని కురిపించారు.






## శాంతినగర్ లో ఫాస్ట్ ఫుడ్ బిర్యానీ సెంటర్ ను ప్రారంభించిన పద్మారావు తనయుడు రామేశ్వర్ గౌడ్.

**తెలంగాణ వీణ/తార్నాక:**

శాంతినగర్ ఎస్ఎఫ్ఐ స్కూల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మెస్ కే ఫాస్ట్ ఫుడ్ అండ్ బిర్యాని సెంటర్ ను సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తనయుడు టిఆర్ఎస్ యువ నాయకులు రామేశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ స్వయం ఉపాధి పై స్థిరపడడం ద్వారా తాను అభివృద్ధి పొందడంతో పాటు ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్ గౌడ్, సునీల్ ముదిరాజ్, మధుకర్ , శివ, వంజరి వెంకటేష్, పో న్నాల రాజు, నాగులు, శ్రీనివాస్ గౌడ్, హనుమంతు యాదవ్ తదితరులు ఉన్నారు



# అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి .
## సిపిఎం, సిఐటియు, డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి .**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటు సభలో అవమాన పరుస్తూ మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని మొన్న పార్లమెంటు నిండు సభలో కేంద్ర హోం మంత్రి అయినటువంటి అమీషా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని చులకనగా మాట్లాడి అవమానపరిచినందుకు దేశవ్యాప్తంగా సెక్యులర్ భావాలు కలిగినటువంటి ప్రజలు మైనారిటీలు నిరసన ఉద్యమాలు కొనసాగిస్తున్నారు. మల్కాజ్గిరి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ, సిఐటియు, డివైఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మల్కాజ్గిరి చౌరస్తాలో హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు గుంటిలక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్డీఏ ముసుగులో కొనసాగుతున్నటువంటి మతోన్మాద పార్టీ నాయకులు భారతదేశంలో ఇతర సామాజిక నాయకుల చరిత్ర దేశం కోసం తమ ప్రాణాలు అర్పించినటువంటి నిజమైన దేశభక్తుల చరిత్రలను కుట్ర చేస్తా ఉన్నారు. అందులో భాగంగానే బాబాసాహెబ్ అంబేద్కర్ చరిత్రను కూడా కనుమరుగు చేయాలన్నదే ఆర్ఎస్ఎస్ బిజెపి యొక్క కుట్రగా మేము భావిస్తూ దీని పూర్తిగా ఖండిస్తున్నాం. ఆర్ఎస్ఎస్ బిజెపి



కుట్రలో భాగంగానే ఈ దేశంలో మనువాదాన్ని పెంపొందించాలని పెద్ద ఎత్తున కుట్రలు చేస్తా ఉన్న సంగతి మన అందరికి తెలిసిందే. ఇలాంటి కుట్రలకు ప్రజలు ఎవరు కూడా గుంటి లక్ష్మణ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంగారు నర్సింగ్ రావు దేశంలో బిజెపి పార్టీ నాయకులు హోం మంత్రి అమిత్ షా లాంటివారు వ్యాఖ్యలకు పాల్పడినటువంటి తక్షణమే అని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించినటువంటి గొప్ప మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమాన పరుస్తూ మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కృపా సాగర్ , డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద కేంద్ర హోం మంత్రి చేసినటువంటి అనుచితమైన వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర హోం శాఖ మంత్రి తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సూర్య కుమార్, ప్రదీప్ దాస్ గుప్తా, నర్సింలు, దశరథు, శ్రీనివాస్, మల్లికార్జున్ తో పాటు అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు

# నేలమట్టమైన కబ్జాల కోటలు




▶ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం

**తెలంగాణ వీణ, ఉప్పల్....**

ఉప్పల్ భగాయత్ లో భూ బకాసురుడిపై అధికారులు కన్నెర చేశారు. కొన్ని సంవత్సరాలుగా భగాయత్ లోని హెచ్ఎండిఏ కు సంబంధించిన ఖాళీ స్థలాలను ఆక్రమించి, మడిగలను నిర్మిస్తూ మార్బుల్ షాపులకు రెంట్ కు ఇస్తున్న విషయం తెలిసిందే. భగాయత్ భూ బకాసురుడి భూకబ్జాలపై ఇటీవల ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి వరుసగా ఫిర్యాదులు చేయడంతో మున్సిపల్ అధికారులు స్పందించారు. శుక్రవారం భూ బకాసురుడికి సంబంధించిన భూకబ్జాలపై అధికారులు చర్యలకు పూనుకున్నారు. కబ్జాలను ఒక్కొక్క దాన్ని గుర్తిస్తూ వాటిల్లో ఉన్న నిర్మాణాలను తొలగించే పనులను చేపట్టారు. బకాసురుడి భూకబ్జాలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించడంతో ప్రతి నెల వసూళ్లు చేస్తున్న లక్షల రూపాయల ఆదాయానికి అధికారులు గండి కొట్టారు. ఇదే కాకుండా హెచ్ఎండిఏలో ఖాళీ స్థలాల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై కూడా అధికారులు సీరియస్ గా ఉన్నారు. భగాయత్ లో మరో భూ భూబకాసురుడు రాకుండా ఉండేందుకు క్రిమినల్ కేసులను కూడా బనాయించేందుకు ఇప్పటికే అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టారు.





మొదటిపేజీ తరువాయి

# భూభారతిపై చర్చించకుండా అడ్డు

**హైదరాబాద్,డిసెంబర్20(తెలంగాణ వీణ):**

గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా భారాస సభ్యులు వక్రబుద్ధితో వ్యవహరిస్తున్నారని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో భూ భారతి బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో వారి ఆందోళనల మధ్యే భూ భారతి బిల్లుపై పొంగులేటి తన ప్రసంగాన్ని కొనసాగించారు.'భారాస సభ్యులు భూ భారతి బిల్లును ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. సభలో గూండాగిరి, దౌర్జన్యం, రౌడీయిజం లేకుండా స్పీకర్ చర్యలు చేపట్టాలి. భారాస హయాంలో తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్ తప్పులతడకగా ఉందని కేసీఆర్‌కు తెలుసు. ఆయన 80వేల పుస్తకాలు చదివారు. పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి ధరణి పోర్టల్ రూపొందించారని అనుకునేవాళ్లం. ఆ చట్టానికి మూడేళ్లకే వందేళ్లు నిండాయి. ఇందిరమ్మ రాజ్యంలో 1971లో చేసిన చట్టం.. 49 ఏళ్లుగా ప్రజల్లో ఉంది. భూ భారతి బిల్లుకు సంబంధించి భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అనేక సూచనలు ఇచ్చారు. ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టినప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సూచనలు చేస్తారని ఆశించాం. అవి చట్టంలో పొందుపరచాలని భావించాం. కేసీఆర్ రాలేదు.. సభలో ఉన్నవాళ్లు ఈరకంగా గొడవ చేస్తున్నారు. భారాస చిల్లర వేషాలను ప్రజలు హర్షించరు' అని పొంగులేటి వ్యాఖ్యానించారు.అంతకుముందు హరీశ్‌రావు తీరుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారాస సభ్యుల ఆందోళన సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. 'హరీశ్‌రావు తీరు రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసేలా ఉంది. సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. భూ భారతి ముఖ్యమైన బిల్లు. ప్రజలకు సంబంధించిన బిల్లులపై చర్చల సమయంలో ఇలా ప్రవర్తించడం సరికాదు. ఈ బిల్లు ఇష్టం లేదా? రైతులకు సాయం చేయడం ఇష్టం లేదా?'అని స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ భవన్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు

హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):

తెలంగాణ భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఫార్ములా ఈ-కార్ రేసులో ఏసీబీ కేసు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు భద్రత ఏర్పాటు చేశారు. కాగా, కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఇప్పటికే పథకం ప్రకారం గవర్నర్ అనుమతి సైతం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఐఏఎస్ దానకిశోర్‌తో ఫిర్యాదు చేయించి, అరెస్టు చేసేందుకు కుట్రలు పన్నిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. గవర్నర్ నుంచి అనుమతి లభించిన వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని మంగళవారం సీఎస్ శాంతికుమారి ఏసీబీకి లేఖ రాశారు. దీంతో బుధవారం సాయం త్రం ఎంఏయూడీ సెక్రటరీ దాన కిశోర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ తెలిపారు. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు




సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1) (ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ సహా ఇతర అధికారులను విచారించేందుకు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ బంజారాహిల్స్‌లోని కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా బృందాన్ని విచారణ కోసం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఈ టీమ్‌లో పది మంది సిబ్బంది ఉన్నట్టు సమాచారం. విచారణ వివరాలు ఎప్పటికప్పుడు ఏసీబీ ఉన్నతాధికారికి, వారి నుంచి ప్రభుత్వానికి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో కేటీఆర్‌కు త్వరలోనే విచారణ నోటీసులను ఏసీబీ అధికారులు ఇవ్వనున్నారు. ఇప్పటికే కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్ర ప్రజలకు ఈ-కార్ రేస్ గురించి వాస్తవాలు వెల్లడించడంతో ఆయనను అక్రమంగానైనా అరెస్టు చేస్తారనే ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే పలు అక్రమ అరెస్టులతో ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంతో కేటీఆర్ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ ముగిసిన వెంటనే నోటీసులు అందజేస్తారని సమాచారం.

# హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్

హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):

తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరఫు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ పిటిషన్‌పై హైకోర్టు నేడు విచారించనుంది. కాగా, లంచ్ మోషన్‌ను సింగిల్ బెంచ్ తిరస్కరించడంతో.. సీజే బెంచ్ ముందు పిటిషన్‌ను దాఖలు చేశారు. కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. దీంతో కేటీఆర్‌పై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1)(ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు.



# అసెంబ్లీలో గందరగోళ వాతావరణం

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వాటర్ బాటిళ్లు విసిరారని ఆరోపణ

హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):

అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అధికార పార్టీ ఎమ్మెల్యే శంకర్ వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. విపక్ష సభ్యులకు చెప్పు చూపించాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఆరో రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని బీఆర్ఎస్ పట్టుపట్టింది. సమావేశాలు జరుగుతున్నప్పుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, అక్రమ కేసు పెట్టినప్పుడు ఆయనకు చెప్పుకునే అవకాశం ఇవ్వాలని హరీశ్ రావు స్పీకర్‌ను కోరారు. దీనికి స్పీకర్ ప్రసాద్ కుమార్ నిరాకరించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి బిల్లుపై చర్చను ప్రారంభించారు. అయితే ఫార్ములా రేస్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్పీకర్ పోడియం వద్ద నిరసనకు దిగారు. దీంతో మంత్రి వెనుక సీట్లో కూర్చున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహంతో ఊగిపోయారు. తన చైర్‌లోనుంచి లేచి ప్రతిపక్ష ఎమ్మెల్యేలపైకి వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. కాగా, విపక్ష సభ్యులకు శంకరయ్య చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ పూర్తి వీడియోను బయటపెట్టాలన్నారు.




# కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ కుట్ర

## కావాలనే బీఆర్ఎస్‌పై బురదజల్లే యత్నం : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):

కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని చెప్పారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో స్పీకర్ చాంబర్‌లో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో రకరకాల లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా-ఈ రేస్ నిర్ణయం తీసుకున్నామన్నారు. తాము తప్పు చేశామంటున్నారని, సభలో చర్చించి అదేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము చేసింది ఎందుకు తప్పుకాదో ఈ సభ ద్వారా మేం కూడా ప్రజలకు చెబుతాం. మీరు పెట్టింది అక్రమ కేసు కాకుంటే ఈ సభలో చర్చించాలన్నారు. తాము తప్పు చేయలేదని.. రాష్ట్రం కోసం చేశామని కేటీఆర్ చెప్పారన్నారు. అక్రమ కేసు



పెట్టినప్పుడు కేటీఆర్‌కు చెప్పుకునే అవకాశం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ 420 హామీలపై నిలదీస్తున్నందుకు, లగచర్ల రైతుల తరఫున పోరాటం చేస్తున్నందుకు కేటీఆర్‌పై కేసు పెట్టారని విమర్శించారు. ఈ క్రమంలో సభ సజావుగా నడిచేందుకు సహకరించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. అయితే ఫార్ములా-ఈ రేస్ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తే సహకరిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. అది ఒక సభ్యుడికి సంబంధించ అంశమని, ముందు బిల్లులపై చర్చిద్దామని స్పీకర్ అన్నారు. అందుకు ఒప్పుకోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫార్ములా-ఈ కార్ రేస్‌పై చర్చకు పట్టుపట్టారు. భూ భారతి బిల్లుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చను ప్రారంభించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం ముందు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో సభను స్పీకర్ వాయిదా వేశారు.

మొదటి పేజీ తరువాయి

# ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా అవినీతి జరగలేదు

## న్యాయపరంగానే అన్నీ ఎదుర్కొంటాం : కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):

ఫార్ములా-ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలిందన్నారు. ప్రొసీజర్ కరెక్ట్‌గా లేదని మాత్రమే అన్నారని చెప్పారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హెచ్ఎండీఏ ఒక కార్పొరేషన్ అని, హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఏ కార్యక్రమానికైన డబ్బులు ఖర్చు చేయవచ్చని తెలిపారు. హెచ్ఎండీఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని చట్టంలోనే ఉందన్నారు. దానికి ఆ మేరకు స్వతంత్రత ఉందని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీఎంను ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా ముఖ్యమంత్రే అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. తనపై కేసు నిలవడదని స్పష్టం చేశారు. లీగల్‌గా ముందుకు వెళ్తామని, లంచ్ మోషన్ పిటిషన్‌పై కోర్టు తేలుస్తుందన్నారు. ఓఆర్ఆర్ లీజు అంశంలో సిట్ ఏర్పాటుపై కూడా కేటీఆర్ స్పందించారు. టీఓటీ పద్ధతి దేశంలో ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు డబ్బును రైతు రుణమాఫీకి ఉపయోగించామని చెప్పారు. ఆర్థిక వనరుల సమీకరణపై అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ అనేక సూచనలు ఇచ్చింది. ఓఆర్ఆర్ నుంచి డబ్బులు సేకరించవచ్చని సూచించింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జాతీయ రహదారులు నుంచి డబ్బులు సేకరిస్తున్న టీఓటీ తరహాలోనే ఓఆర్ఆర్ లీజు నుంచి డబ్బులను సేకరించాం. ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చినట్టు ఆరోపిస్తున్న రేవంత్ ఆ కంపెనీతో లీజుని ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో ఓఆర్ఆర్ లీజుపై రూ.లక్ష కోట్ల అవినీతి అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన అడ్డగోలు మాటలపై హెచ్ఎండిఏ పరువు నష్టం కేసు వేసింది. ఇప్పటికీ ఆ కేసు అలాగే ఉంది. ముఖ్యమంత్రి ఓఆర్ఆర్‌పై అనేకసార్లు కుంభకోణం అని మాట్లాడారు. మరి ఆ లీజును ఎందుకు రద్దు చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మున్సిపల్, హోంశాఖ మంత్రిగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో సిట్ ద్వారా తన పరిధిలో ఉన్న అధికారులతో వాస్తవాలు ఎలా బయటకు వస్తాయి. తన సొంత శాఖ అధికారులతో దర్యాప్తు చేస్తే నిజాలు ఎలా బయటకు వస్తాయో రేవంత్ చెప్పాలి. అందుకే ఓఆర్ఆర్ లీజును వెంటనే రద్దుచేసి.. సిట్టింగ్ జడ్జితో కానీ రిటైర్డ్ జడ్జితో కానీ నిష్పాక్షిక విచారణ జరిపించాలి. ఒకవేళ కుంభకోణం జరిగి ఉంటే ఆయాచితంగా లబ్ధి జరిగిన కంపెనీని కాంట్రాక్టు ఎందుకు రద్దు చేయడం లేదు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించకుంటే ఇది మరొక రాజకీయ కక్ష సాధింపు కేసు అని ప్రజలు



అనుకుంటారు. న్యాయమూర్తి ఏర్పాటు చేసే బృందం జాతీయ రహదారుల సంస్థ విధానాలను అధ్యయనం చేయాలని కూడా సూచిస్తాం.

# హామీలు మరిపించటానికే తప్పుడు కేసులు

## కేటీఆర్‌పై చిల్లర కేసు.. విచారణలో అన్ని తేలుతాయ్ : జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):

ప్రజలకు ఇచ్చిన హామీలను మరిపించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్‌రెడ్డి ఆరోపించారు. తమ నాయకులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ఎన్నో ఎంక్వయిరీలు చేయించారని, అయినా కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు. కేటీఆర్‌పై ఒక చిల్లర కేసు పెట్టారని, తప్పు చేసినట్లయితే శాసనసభలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ఫార్ములా వన్ రేసుపై సమాధానం చెప్పడానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారని జగదీష్ రెడ్డి చెప్పారు. చర్చ పెట్టకుండా ఎందుకు పారిపోతున్నారని, దమ్ము లేదా..? అని ఆయన ప్రశ్నించారు. రైతు రుణ మాఫీ, మహిళా సమస్యలపై అసెంబ్లీలో చర్చనే లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అప్పు నాలుగు లక్షల కోట్లేనని ఆర్బీఐ స్పష్టం చేసిందని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫార్ములా వన్‌పై చర్చ కచ్చితంగా జరగాల్సిందేనని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా వాస్తవాలు ప్రజలకు తెలుసని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో 1.2 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని, దీన్నిబట్టి వాళ్ళు ఐదేళ్లలో ఏడు లక్షల కోట్ల అప్పు చేస్తారని అన్నారు. అసత్యాలతో బీఆర్ఎస్ పార్టీని బయటపెట్టలేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, వెధవ వేషాలు వేసినా ప్రజాక్షేత్రంలో, శాసనసభలో నిలదీస్తామని జగదీష్ రెడ్డి అన్నారు. ఫార్ములా వన్‌పై తప్పక అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని, బడే భాయ్, చోటే భాయ్ ఒకే లైన్‌లో ఉన్నారని ఆరోపించారు.



# కేసులు ఉపసంహరించుకునే వరకూ పోరాడుతాం : మధుసూదనాచారి



**హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించు కునే వరకు పోరాడుతామని మండలిలో విపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. కేటీఆర్ మీద పెట్టిన అక్రమ కేసు తీవ్రంగా నిరసన తెలుపుతున్నామని, దానిపై సభలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని, కేటీఆర్ తన శక్తి మేరకు ప్రపంచ స్థాయి ఫార్ములా–ఈ రేస్ హైదరాబాద్ తెచ్చారని వెల్లడించారు. శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్ కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులు పెట్టేలా ఈ రేస్ చేపట్టారన్నారు. మొదటి రేసు విజయవంతమైందని, రెండో రేసుని ప్రభుత్వం ఆపేసిందని చెప్పారు. హైదరాబాద్‌ను సర్వనాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. ఇప్పటికే కేటీఆర్ అన్ని వివరాలు చెప్పారని, ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. చాలా పారదర్శకంగా చెల్లింపులు జరిగాయని వెల్లడించారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతునందుకే ఈ అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో భయానక వాతావరణం కొనసాగుతున్నదని, అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ బిడ్డలకు పోరాటాలు కొత్తకాదని చెప్పారు. ఎలాంటి కేసులైన ధైర్యంగా ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. కేటీఆర్‌ప పెట్టిన కేసు అక్రమమని మాజీ మంత్రి మహమూద్ అలీ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఈ రేస్ తెచ్చారని తెలిపారు. అనుకున్న దానికంటే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. హైదరాబాద్ ఇమేజ్ మరింత పెంచేందుకు ఫార్ములా–ఈ రేస్ తెచ్చారని చెప్పారు. కేటీఆర్ మీద కేసులు పెట్టడం కాదని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రేవంత్ రెడ్డికి సూచించారు.

# ఎన్నికల హామీలపై చర్చ జరగాల్సిందే..

## : తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవికాని హామీలు ఇచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఆ హామీలపై చర్చ పెట్టాలని తాము కోరామని తెలిపారు. ఇవాళ ఉదయం శాసనసభ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా పాయింట్‌లో తలసాని మాట్లాడారు. ఫార్ములా వన్ రేసు సందర్భంగా అవినీతి జరిగిందంటూ తమ నాయకుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, ఫార్ములా వన్‌పై చర్చ జరగాలని తాము డిమాండ్ చేస్తున్నామని తలసాని వెల్లడించారు. శాసనసభలోతమ దళిత ఎమ్మెల్యేలకు చెప్పులు చూపించారని ఆయన ఆరోపించారు. సభ రికార్డులు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తాము అన్ని విధాల సభకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.



# మానవ తప్పిదం వల్లే కూలిన హెలీకాప్టర్

## బిపిన్ రావత్ మృతిపై రిపోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):**

త్రివిధ దళాధిపతి జనరల్ బిపిన్ రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో మొత్తం 12 మంది మరణించారు. బిపిన్ రావత్ భార్య మధులిక రావత్ కూడా ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. తమిళనాడులోని కూనూరులో ఆ ఘటన జరిగింది. ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది. ఆ నివేదికను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మానవ తప్పిదం వల్ల ఎంఐ–17 హెలికాప్టర్ కూలినట్లు రిపోర్టులో వెల్లడించారు. 2017 నుంచి 2022 వరకు భారతీయ వైమానిక దళానికి చెందిన 34 ప్రమాదాలు జరిగినట్లు స్టాండింగ్ కమిటీ రిపోర్టులో పేర్కొన్నారు. ఇక 2021–2022లో జరిగిన 9 ప్రమాదాల్లో.. డిసెంబర్ 8వ తేదీన మానవ ప్రమాదం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలిపారు..

# జేపీసీకి జమిలి బిల్లు..

## లోక్‌సభలో తీర్మానం ఆమోదం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):**

ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించే అంశంపై రూపొందిన జమిలి బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని శుక్రవారం లోక్‌సభ తీర్మానం పాస్ చేసింది. సభను నిరవధికంగా వాయిదా వేయడానికి ముందు రెండు బిల్లులను జేపీసీకి పంపేందుకు తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే రెండు రోజుల క్రితం జమిలి ఎన్నికల బిల్లుకు లోక్‌సభలో ఆమోదం దక్కిన విషయం తెలిసిందే. అయితే పార్లమెంటరీ స్థాయి సంఘంలో ఉండే సభ్యుల వివరాలను పంపించాలని రాజ్యసభను మంత్రి కోరారు. సంయుక్త పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీలో మొత్తం 39 మంది ఎంపీలు ఉంటారు. దాంట్లో 27 మంది లోక్‌సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పీపీ చౌదరీ, ప్రియాంకా గాంధీలు లోక్‌సభ నుంచి ఆ కమిటీలో ఉన్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులపై జేపీసీలో చర్చిస్తారు. ఓ బిల్లు కోసం మాత్రం రాజ్యాంగ సవరణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.



# లోకసభ నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):**

లోక్‌సభ శుక్రవారం నిరవధిక వాయిదా పడింది. విపక్ష సభ్యుల ఆందోళన నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని మోదీ సభలో ఉన్నారు. మరో వైపు ఇవాళ ఉదయం పార్లమెంట్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద .. ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఇండియా కూటమి నేతలు తప్పుపట్టారు. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన షా రాజీనామా చేయాలని ఇవాళ విజయ్ చౌక్ వద్ద విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. జమిలి ఎన్నికల బిల్లును జేపీసీకి లోక్‌సభ రిఫర్ చేసింది. మరో వైపు విపక్ష సభ్యుల ఆందోళన నేపథ్యంలో రాజ్యసభను 12 గంటల వరకు వాయిదా వేశారు. జమిలి ఎన్నికల ముసాయిదాను జేపీసీకి పంపాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని స్పీకర్ బిర్లా.. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను కోరారు. మరో వైపు సభలో విపక్షాలు జైభీం అంటూ కేకలు పెట్టారు. పార్లమెంట్ గేటు వద్ద ఆందోళనలు, నిరసనలు చేపట్టరాదు అని స్పీకర్ బిర్లా ఆదేశించారు. విపక్ష సభ్యుల ఆందోళనల నేపథ్యంలో స్పీకర్ సభను నిరవధిక వాయిదా వేశారు.

# సీఎన్‌జీ ట్యాంకర్‌ను ఢీకొట్టిన ట్రక్కు

## భారీ అగ్ని ప్రమాదం



**జైపూర్, డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):**

రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఓ పెట్రోల్ బంక్ వద్ద ఘోర అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం జైపూర్‌లోని అజ్మీర్ రోడ్డులో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న సీఎన్‌జీ ట్యాంకర్‌ను మరో ట్రక్ ఢీకొట్టింది. దీంతో ట్యాంకర్‌లో మంటలు చెలరేగడంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. పక్కనే ఉన్న వాహనాలకు మంటలు వ్యాపించడంతో వాహనాలు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు సజీవ దహనమయ్యారు. మరో మందికిపైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 22 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. గాయపడిన వారిని సవాయ్ మాన్‌సింగ్ హాస్పిటల్‌కు తరలించారు. వారికి ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. భారీగా అగ్నికీలలు ఎగసిపడటంతో ఆకాశంలో నల్లటి పొగలు కమ్ముకున్నాయి. దీంతో పక్కనే ఉన్న రహదారిపై పెద్దసంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కాగా, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది.

# వాట్సాప్ లోనూ చాట్ జీపీటీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 20 (తెలంగాణ వీణ):**

కృత్రిమ మేధ వేదిక ఓపెన్ ఏఐ మరో కొత్త సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. ఇక నుంచి చాట్‌జీపీటీ కోసం ఎలాంటి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోనక్కర్లేదు. దాని సేవలను నేరుగా వాట్సాప్‌లోనూ వినియోగించుకోవచ్చునని ఓపెన్ ఏఐ ప్రకటించింది. వేరే యాప్, అకౌంట్‌తో సంబంధం లేకుండా నేరుగా వాట్సాప్‌లోనే దీనిని వాడవచ్చు. 18002428478 నంబర్‌తో వాట్సాప్‌లో చాట్ చేయవచ్చు. మనం అడిగిన సందేహాలు, ప్రశ్నలకు ఇది సమాధానం చెపుతుంది. ఇంతకాలం కెనడా, అమెరికాలకే పరిమితమైన సేవలు ఇకనుంచి భారత్‌లో కూడా పొందవచ్చు. అయితే దీని రోజువారీ వాడుకపై పరిమితి ఉంటుంది. మెటా ఏఐ చాట్‌బాట్‌కు పోటీగా ఓపెన్‌ఏఐ దీనిని వాట్సాప్‌లో ప్రవేశపెట్టింది.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

21 శనివారం, డిసెంబర్ 2024

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

క్రీడలు









# ఆర్‌సీబీ కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ

## టైటిల్ లక్ష్యంతో ఆర్‌సీబీ వ్యూహాలు

గత 17 ఏళ్లుగా అందని ద్రాక్షగా ఉన్న ఐపీఎల్ టైటిల్‌ను ఈసారైనా అందుకోవాలనే లక్ష్యంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) వ్యూహాలు రచిస్తోంది. ముందుగా జట్టును పూర్తిగా ప్రక్షాళన చేసిన ఆర్‌సీబీ.. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కావాల్సిన ఆటగాళ్లనే కొనుగోలు చేసింది. ముఖ్యంగా ఆర్‌సీబీ హోమ్ గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియాన్ని లక్ష్యంగా పెట్టుకొని ఆటగాళ్లను ఎంపిక చేసుకుంది. ముఖ్యంగా గత కొన్నేళ్లుగా వేధిస్తున్న బౌలింగ్ బలహీనతను అధిగమించింది. అనుభవం కలిగిన జోష్ హజెల్ వుడ్, భువనేశ్వర్ కుమార్‌లను తీసుకొని బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసింది. పేపర్‌పై ఆర్‌సీబీ జట్టు బలంగా ఉంది. బ్యాటింగ్, బౌలింగ్‌తో సమతూకంగా కనిపిస్తోంది. మెగా వేలంలో మ్యాచ్ విన్నింగ్ స్పిన్నర్ కోసం ఆర్‌సీబీ ప్రయత్నించినా.. తీసుకోలేకపోయింది. కానీ సీనియర్ స్పిన్నర్ అయిన కృనాల్ పాండ్యా, యువ ప్లేయర్ సుయాష్ శర్మలను కొనుగోలు చేసింది. ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలను తిరిగి విరాట్ కోహ్లీ చేపట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. డేంజరస్ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో కలిసి విరాట్ కోహ్లీ ఓపెనింగ్ చేయనున్నాడు. ఈ ఇంగ్లండ్ ఓపెనర్ కేకేఆర్ తరపున గత సీజన్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ఆ జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సీజన్‌లోనూ ఫిల్ సాల్ట్ అదే తరహా ప్రదర్శనను పునరావృతం చేస్తాడని ఆర్‌సీబీ భావిస్తోంది.మూడో స్థానంలో రజత్ పటీదార్ బరిలోకి దిగనున్నాడు. గత సీజన్లలో నిలకడగా రాణించడంతో ఆర్‌సీబీ అతన్ని రిటైన్ చేసుకుంది. నాలుగో స్థానంలో ఇంగ్లండ్ విధ్వంసకర బ్యాటర్ లియామ్ లివింగ్‌స్టోన్ ఆడనున్నాడు. అతను నిలకడగా రాణించకపోయినా.. తనదైన రోజు మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ చేస్తాడు. ఐదో స్థానంలో వికెట్ కీపర్ జితేశ్ శర్మ ఆడనున్నాడు. గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్ తరపున జితేశ్ శర్మ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆరో స్థానంలో పేస్ ఆల్‌రౌండర్ టీమ్ డేవిడ్ ఆడనుండగా.. కృనాల్ పాండ్యా ఏడో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. ఏడో స్థానం వరకు బ్యాటింగ్ డెప్త్ ఉండటం ఆర్‌సీబీకి కలిసొచ్చే అంశం. జోష్ హజెల్ వుడ్, యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా.. సుయాశ్ శర్మ స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా బరిలోకి దిగనున్నాడు. దేవదత్ పడిక్కల్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడనున్నాడు.

ఆర్‌సీబీ తుది జట్టు(అంచనా): విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, రజత్ పటీదార్, లియామ్ లివింగ్ స్టోన్, జితేశ్ శర్మ, టీమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, జోష్ హజెల్ వుడ్, యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, సుయాశ్ శర్మ, దేవదత్ పడిక్కల్(ఇంపాక్ట్).

## రెండు ప్రపంచ రికార్డులతో సత్తా చాటిన స్మృతి మంధాన




భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన రికార్డులు బద్దలు కొట్టడం తన అలవాటుగా మార్చుకుంది. గతవారమే ఒక క్యాలెండర్ ఇయర్లో అత్యధిక వన్డే సెంచరీలు చేసిన ప్లేయర్ గా నిలిచిన స్మృతి మంధాన.. తాజాగా గురువారం వెస్టిండీస్ తో జరిగిన చివరిదైన మూడో టీ20లో పలు ప్రపంచ రికార్డులను తన పేరిట లిఖించుకుంది. ఈ మ్యాచ్ లో 27 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన స్మృతి.. మహిళా క్రికెట్లో అత్యధిక 50o స్కోర్లు చేసిన క్రికెటర్ గా ప్రపంచ రికార్డు బద్దలు కొట్టింది. గతంలో ఈ రికార్డు న్యూజిలాండ్ కు చెందిన సుజీ బేట్స్ పేరిట ఉండేది. అలాగే ఈ మ్యాచ్ లో 77 పరుగులు చేసిన స్మృతి.. ఒక క్యాలెండర్ ఇయర్లో అత్యధిక టీ20 పరుగులు సాధించిన క్రికెటర్ గా రికార్డులకెక్కింది. తాజా ఇన్నింగ్స తో ఈ ఏడాది 21 ఇన్నింగ్స్ లో 763 పరుగులు సాధించింది. గతంలో ఈ రికార్డు చమరి ఆటపట్లు (21 ఇన్నింగ్స్-720 పరుగులు) పేరిట ఉండేది. తాజా ఘనతలతో ఈ ఏడాది టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు గట్టి పోటీగా నిలిచింది. ఇక ఈ మ్యాచ్ లో స్టాండిన్ కెప్టెన్ గా ఆడిన స్మృతి.. జట్టును విజయతీరాలకు చేర్చింది. దీంతో మూడు టీ20ల సిరీస్ ను 2-1తో భారత్ గెలుచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 217/4తో భారీ స్కోరు సాధించింది. ఈ ఫార్మాట్లో భారత్ కిదే అత్యధిక స్కోరు కావడం విశేషం. అలాగే ఈ సిరీస్ లో మంధానకిది వరుసగా మూడో అర్ధ సెంచరీ కావడం గమనార్హం. అనంతరం చేజింగ్ విండీస్ ఓవర్లన్నీ ఆడి 157/7కే పరిమితమై 60 పరుగులతో ఓడిపోయింది. బ్యాటర్లో స్మృతి (47 బంతుల్లో 77, 13 ఫోర్లు, ఒక సిక్సర్) సత్తా చాటగా, రిచా ఘోష్ (21 బంతుల్లో 54, 3 ఫోర్లు, 5 సిక్సర్లు)తో వేగవంతమైన ఫిఫ్టీతో ప్రపంచ రికార్డును సమం చేసింది. కేవలం 18 బంతుల్లోనే తను అర్ధ సెంచరీ సాధించడం విశేషం. విండీస్ బ్యాటర్ల చినెల్లి హెన్రీ (43) టాప్ స్కోరర్. బౌలర్లలో రాధా యాదవ్ నాలుగు వికెట్లతో విండీస్ నడ్డి విరిచింది. రిచా ఘోష్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, స్మృతికి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు దక్కాయి.

# ఫైనల్ చేరిన భారత్!

## అండర్ 19 మహిళల

## ఆసియా కప్ టీ20 టోర్నీ


అండర్ 19 మహిళల ఆసియా కప్ టీ20 టోర్నీలో భారత్ ఫైనల్ చేరింది. శుక్రవారం ఆతిథ్య శ్రీలంకతో జరిగిన సూపర్-4 చివరి మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తెలుగు తేజం గొంగడి త్రిష(24 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 32)దూకుడుగా ఆడి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక అండర్ 19 మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 98 పరుగులే చేసింది. భారత బౌలర్లలో ఆయుషి శుక్లా(4/10) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. షబ్నమ్ షకిల్, ద్రితీ కేసరి తలో వికెట్ తీసారు. అనంతరం భారత మహిళల జట్టు త్రిష సూపర్ బ్యాటింగ్‌తో 14.5 ఓవర్లలోనే 6 వికెట్లకు 102 పరుగులు చేసి గెలుపొందింది. త్రిషతో పాటు కమలిని(26 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28) రాణించింది. ఈ గెలుపుతో మూడు విజయాలు, ఒక డ్రాతో సూపర్-4 పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచిన భారత్.. ఫైనల్‌కు అర్హత సాధించింది. మూడు విజయాలు ఒక ఓటమితో రెండో స్థానంలో నిలిచిన బంగ్లాదేశ్‌తో భారత్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. ఆదివారం కౌలలాంపుర్ వేదికగా ఈ ఫైనల్ మ్యాచ్ జరగనుంది.



## కాలి గాయంతో నాలుగు, ఐదు టెస్టులకు దూరమైన హేజిల్ వుడ్

భారత్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల బోర్డర్ -గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు ఎదురు దెబ్బ తగిలింది. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచి సిరీస్ సాధించాలనుకున్న ఆసీస్‌కు షాక్ తగిలింది. గాయంతో స్టార్ పేసర్ జోష్ హేజిల్ వుడ్ మిగతా రెండు టెస్టులకు దూరమయ్యాడు. ఇప్పటికే వెన్ను నొప్పితో అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టుకు దూరమైన హేజిల్ వుడ్.. తాజాగా కాలి గాయంతో నాలుగు, ఐదు టెస్టులకు దూరమైనట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. నిజానికి మూడో టెస్టులో ఆడిన హేజిల్ వుడ్ కాలికి గాయం కావడంతో మ్యాచ్ మధ్యలోనే దాదాపుగా వైదొలిగాడు. ముందు జాగ్రత్తగా అతడిని వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించి, వివిధ పరీక్షలు నిర్వహించింది. నిజానికి హేజిల్ వుడ్‌కు అయిన గాయం చిన్నదేనని స్కానింగ్‌లో తేలింది. అయితే రెండు వారాలు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించడంతో ఈ రెండు టెస్టులకు అతడిని జట్టులో నుంచి తప్పించింది. మరోవైపు కీలక సమయంలో గాయాలబారిన పడుతుండటంపై హేజిల్ వుడ్ ఆవేదన వ్యక్తం చేశాడు. రెండో టెస్టులో అనుకోకుండా వెన్నునొప్పికి గురయ్యాయని, ప్రస్తుతం కాలి పిక్కకు గాయం అయిందని వెల్లడించాడు. అయితే వెన్నునొప్పి నుంచి కోలుకుని, తిరిగి జాతీయ జట్టుకు ఆడాలని తీవ్రంగా శ్రమించానని, అయితే ఇప్పుడిలా మళ్లీ జట్టుకు గాయం కారణంగా దూరం కావడం బాధకరంగా ఉందని ఉద్వేగానికి లోనయ్యాడు. గత నాలుగేళ్లుగా గాయాల కారణంగా జట్టులోకి రావడం పోవడం జరుగుతోందని హేజిల్ వుడ్ ఆవేదన చెందుతున్నాడు. వెన్నునొప్పి, కాలి పిక్క గాయం లాంటి చిన్నగాయాలవుతున్నాయని, అయితే కీలక సమయంలో వీటి కారణంగా జట్టుకు దూరం కావాల్సి వస్తోందని పేర్కొన్నాడు. మరోవైపు ఫిట్ నెస్ పెంచుకునేందుకు జిమ్‌లో కసరత్తులు చేస్తున్నా, లక్కు కలిసి రావడం లేదని, గాయాలపాలు కావడం మానడం లేదని వ్యాఖ్యానించాడు. కచ్చితత్వంతో బౌలింగ్ చేస్తాడని 33 ఏళ్ల హేజిల్ వుడ్‌కు చాలా మంచి పేరుంది. నిజానికి బ్రిస్బేన్‌లో జరిగిన మూడో టెస్టులో కేవలం ఆరు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసినప్పటికీ, సరైన లైన్ అండ్ లెంగ్త్ , కచ్చితత్వంతో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని ఇబ్బంది పెట్టి, వికెట్ సాధించాడు. అయితే ఆ తర్వాత కాసేపటికి కాలి పిక్క గాయంతో తను పెవిలియన్‌కు చేరాడు. మరోవైపు బీజీటీ సిరీస్ రసపట్టులో ఉంది. ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలవగా, మరో మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీంతో నాలుగో టెస్టు బాక్సింగ్ డే రోజున అంటే డిసెంబర్ 26న మెల్ బోర్న్‌లో జరుగుతుంది. ఇక గాయానికి గురైన హేజిల్ వుడ్ స్థానంలో పేసర్ స్కాట్ బోలాండ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశముంది. రెండోటెస్టులోనూ హేజిల్ వుడ్ స్థానంలో తను బౌలింగ్ చేశాడు. ఆ మ్యాచ్‌లో ఐదు వికెట్లతో సత్తా చాటాడు.









# ఇవెంట్‌లో సందడి చేసిన అభిషేక్.. ఐశ్వర్య



బాలీవుడ్ స్టార్ సెలబ్రిటీ కపుల్స్‌లో టాప్‌లో ఉంటారు అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్. సిల్వర్ స్క్రీన్‌పై పలు సినిమాల్లో మెరిసిన ఈ ఇద్దరు లవ్ మ్యారేజ్ చేసుకున్నారని తెలిసిందే. వీరి కూతురు ఆరాధ్య. అయితే ఐష్-అభిషేక్ విడిపోతున్నారంటూ సోషల్ మీడియాలో కొన్నాళ్లుగా పుకార్లు షికారు చేస్తున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవల జరిగిన అనంత్ అంబానీ వెడ్డింగ్ ఈవెంట్‌కు ఐశ్వర్యారాయ్ తన కూతురుతో కలిసి సింగిల్‌గా హాజరవడంతో.. ఐష్ అత్తవారింట్లో మనస్పర్థలు రావడం కారణంగా తన భర్త అభిషేక్ బచ్చన్ ఇంటి నుంచి బయటకు వచ్చి విడిగా ఉంటోందంటూ వార్తలు హల్ చల్ చేశాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అభిషేక్ బచ్చన్ ఓ ఇంటర్వ్యూలో తన వెడ్డింగ్ రింగ్‌ను చూపిస్తూ.. క్షమించండి.. నేనిప్పటికీ పెళ్లి చేసుకునే ఉన్నా.. అంటూ రిప్లై ఇచ్చి విడాకుల రూమర్లకు చెక్ పెట్టేశాడు. అయితే ఆరాధ్య ముంబై ధీరూభాయ్ అంబానీ స్కూల్‌లో చదువుతుండగా.. తాజాగా ఈ స్కూల్ వార్షికోత్సవంలో బీటౌన్ సెలబ్రిటీలు సందడి చేశారు. ఈ గ్యాంగ్‌లో అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్ కలిసి కనిపించారు. ఈ స్టార్ కపుల్ హాయిగా నవ్వుతూ కనిపించారు. అమితాబ్ బచ్చన్ కూడా ఈవెంట్‌లో సందడి చేశారు. మొత్తానికి ఐష్-అభిషేక్ కలిసి కనిపించి తమపై వస్తున్న పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని వైవాహిక జీవితాన్ని సాఫీగా కొనసాగిస్తున్నారని తాజా ఫోటోలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.

## 'ముఫాసా' ది లయన్ కింగ్' సరికొత్త రికార్డు

సోషల్ మీడియా ట్రెండ్స్‌లో మహేష్ బాబు ఫ్యాన్స్ అందరి హీరోల అభిమానుల కంటే ముందుంటారు. అలాగే టికెట్స్ బుకింగ్స్, కలెక్షన్స్ విషయంలోను కొత్త హిస్టరీలను ఎప్పటికప్పుడు కొత్తగా సృష్టిస్తూనే ఉంటారు. ప్రస్తుతం మహేష్ సినిమా ఏది రిలీజ్ లేకపోయినప్పటికీ బాబు ఫ్యాన్స్ సరికొత్త రికార్డ్ సృష్టించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కించిన 'ముఫాసా' ది లయన్ కింగ్' నేడు ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. ఇంగ్లీష్ వెర్షన్ కి ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులువాయిస్ అందించగా హిందీలో షారుఖ్ ఖాన్ తన గాత్రాన్ని అందించారు. ఇక తెలుగులో మహేష్ బాబు, సత్యదేవ్, బ్రహ్మానందం, అలీ తదితరులు వాయిస్ అందించిన విషయం తెలిసిందే. అయితే హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్ లో ఈ మూవీ ఉదయం 8 గంటల షో హౌస్ ఫుల్ అయ్యింది. అయితే ఈ సినిమాకి ఇండియాలోని అన్ని థియేటర్ల కన్న ముందే ఫుల్ కావడం విశేషం. ఇది కంప్లీట్‌గా మహేష్ బాబు ఫ్యాన్స్ డామినేషన్. కేవలం వాయిస్‌కే కటౌట్లు పెట్టి, హౌస్ ఫుల్స్‌తో రికార్డులు నెలకొల్పుతున్న మ్యాడ్‌నెస్ ఆయన అభిమానులకు మాత్రమే సొంతం. మరోవైపు మహేష్, రాజమౌళి సినిమా జనవరి ద్వితీయార్థంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి షూటింగ్ మొదలుపెడతారు. ఇప్పటికే ఏర్పాటు జరుగుతున్నాయి. అయితే రాజమౌళి స్క్రిప్ట్ విషయంలో ఇంకాస్త సమయం తీసుకోబోతున్నారని, ఏప్రిల్ వరకూ షూటింగ్ మొదలు కాదని అనుకున్నారు. అయితే జనవరిలోనే ఈ సినిమా ప్రారంభానికి శ్రీకారం చుట్టడం అభిమానులకు కాస్త ఆశ్చర్యంగా ఉంది.



## నటి పావని కరణంకు ట్రోలింగ్ సెగ

పుష్ప 2' సినిమాలో అల్లు అర్జున్ పాత్ర స్వభావాన్ని మార్చి సినిమాలో బిగ్ ట్విస్ట్ తెప్పించిన నటి పావని కరణం. అజయ్ కూతురిగా పుష్పరాజ్ ని చిన్నాయన అంటూ పిలుస్తూ కావేరి పాత్రలో అలరించిన ఆమెకు ప్రస్తుతం ట్రోలింగ్ సెగ తగులుతుంది. సినిమాలో ఆమెపై చేయేస్తేనే ప్రాణాలు తీసిన పుష్పరాజ్ రియల్ లైఫ్‌లో అయితే రాలేదు కదా! ఇంతకీ ఏం జరిగిందంటే.. మంచి థియేటర్ యాక్టింగ్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న పావనిని చూసి సుక్కు ఇంప్రెస్స్ అయ్యి ఆమెకు పుష్ప ఫ్రాంచైజీ లో చోటు కల్పించాడు. అంతకు ముందు ఆమె తిరువీర్ 'పరేషాన్' మూవీలో ఫిమేల్ లీడ్‌గా కనిపిచింది. ప్రస్తుతం కావేరిగా ఫేమస్ అయినా 'సమోసా తింటవా శిరీషా' ఐకానిక్ డైలాగ్ తో అందరికి పరిచయమే. అయితే 'పుష్ప 2'తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న ఆమె వరుస పోస్టులతో సుకుమార్‌కి, అల్లు అర్జున్‌కి కృతజ్ఞతలు చెప్పుకుంది. ఒకటి, రెండు పోస్ట్‌లు వరకు ఓపిక పట్టిన నెటిజన్లు ఆ పోస్టులు కాస్త 4, 5 కావడంతో చిరాకు పడుతున్నారు. దీంతో ఆమె పోస్టుల క్రింద ఇక ఆపేయ్ చిరాకు వేస్తుంది అని కామెంట్ చేస్తున్నారు. కావేరి పాత్రను పార్ట్ 1లోనే లేపేసి ఉంటే మాకు ఈ నస తప్పేది అంటూ కామెంట్ చేస్తున్నారు.





## పుష్ప-2కు ఆ రెండు సినిమాలే టార్గెట్

### ఇప్పటి వరకు రూ.1508 కోట్ల గ్రాస్ దాటిన పుష్ప-2



భారీ అంచనాల మధ్య విడుదలై ఎప్పటిలాగే సౌత్‌తోపాటు నార్తిండియన్ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు పుష్పరాజ్. ఐకాన్ అల్లు అర్జున్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై న పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్ఆర్ఆర్ రికార్డును బద్దలు కొట్టిందని తెలిసిందే. తాజా కలెక్షన్ల రిపోర్ట్‌తో పుష్పరాజ్ మేనియా ఎలా ఉందో అర్థమవుతోంది. పుష్పరాజ్ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. 15 రోజుల్లోనే రూ.1508 కోట్లు వసూళ్లు రాబట్టి అత్యధిక వేగంగా ఈ మార్క్ చేరుకున్న చిత్రంగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఇప్పటివరకు ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ ఇండియన్ మూవీస్ అమీర్ ఖాన్ దంగల్ (రూ.2070. 30 కోట్లు), బాహుబలి.. ది కంక్లూజన్ (రూ.1786.06 కోట్లు) పేర్లతో ఉన్న రికార్డ్‌ను పుష్ప 2 ది రూల్ అధిగమించడం ఖాయమని తాజా కలెక్షన్లు చెప్పకనే చెబుతున్నాయి. పుష్ప 2 మరికొన్ని రోజుల్లోనే ఈ ఫీట్ చేరుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు.

# ప్రైవేసీ ఇవ్వండి : విజయ్‌దేవరకొండ

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ గురించి ఎప్పుడు ఎదో ఒక వార్త ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ప్రస్తుతం విజయ్ డేటింగ్ లైఫ్ గురించి అనేక వార్తలు ప్రచారమవుతున్న నేపథ్యంలో ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చాడు. తన పర్సనల్ విషయాలు గురించి వెల్లడించేందుకు సరైన టైమ్ చూసుకొనే వాస్తవాలు మాట్లాడుతా అన్నారు. ఇంకా ఏం చెప్పారంటే.. రీసెంట్‌గా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... "నేను ప్రజల ముందున్న వ్యక్తినే. నాకు సంబంధించిన విషయాలు అందరికి తెలుసుకోవాలనే ఆసక్తి సహజమే. కానీ, నా జీవితంలో ఓ ప్రత్యేక సమయం వచ్చినప్పుడు మాత్రమే వాటిని పంచుకుంటాను పబ్లిక్ ఫిగర్‌గా ఉండటం వల్ల చాలా వార్తలు వస్తాయి. వాటిని నేను సాధారణంగానే స్వీకరిస్తాను. అవి నా దృష్టిలో కేవలం వార్తలుగానే ఉంటాయి. అపారమైన ప్రేమ ఉంటే, దాని వెంట బాధ కూడా తప్పదు. ప్రేమించడం అంటే బాధను కూడా పంచుకోవడం. తగిన సందర్భంలో, సరైన కారణంతోనే విషయాలను పంచుకుంటా" అని ఆయన క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం విజయ్.. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి, రవి కిరణ్ కోలా, రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ మూడు సినిమాలు చేయనున్నాడు. ఇక 14 కథ విషయానికొస్తే.. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కనుంది. ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. బీటలు వారిన పంట పొలాల్లో రాతిపై చెక్కిన వీరుడి విగ్రహం ఉంది. దాని మీద 'ది లెజెండ్ ఆఫ్ ది కర్స్డ్ ల్యాండ్' అని రాసి ఉంది. ఆయన జీవిత కాలం 1854 నుంచి 1878గా పేర్కొన్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు.

# అమరన్‌కు అవార్డుల పంట..

### ఉత్తమ నటుడిగా విజయ్‌సేతుపతి

కోలీవుడ్ నుంచి తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్‌డమ్ సంపాదించుకున్న వారిలో లీడింగ్‌లో ఉంటారు విజయ్ సేతుపతి, సాయిపల్లవి. సినిమా సినిమాకు తమ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేయడం ఈ స్టార్ యాక్టర్ల స్పెషాలిటీ. తాజాగా ఇద్దరు ఉత్తమ నటులుగా అవార్డులు అందుకుని వార్తల్లో నిలిచారు. 22వ చెన్నై ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ డిసెంబర్ 19న ముగిసింది. ఈవెంట్‌లో వివిధ కేటిగిరీల్లో అవార్డులను ప్రదానం చేశారు. సాయిపల్లవి ఇటీవలే అమరన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఈ చిత్రానికి ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. ఈ మూవీ ఉత్తమ చిత్రం, ఉత్తమ సినిమాటోగ్రఫీ విభాగాల్లో అవార్డులు అందుకుంది. మరోవైపు విజయ్ సేతుపతి మహారాజ చిత్రానికి ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు. వీరితోపాటు పలు సినిమాలకు వివిధ విభాగాల్లో అవార్డులు దక్కాయి.

అవార్డ్ విజేతలు..

అమరన్ :
ఉత్తమ ఎడిటర్: ఫిలోమిన్ రాజ్
ఉత్తమ సంగీత దర్శకుడు: జీవీ ప్రకాశ్ కుమార్

మహారాజ :
ఉత్తమ నటుడు: విజయ్ సేతుపతి
ఉత్తమ రచయిత: నిథిలన్ స్వామి నాథన్
ఉత్తమ సహాయ నటి: దుషారా విజయన్ (వెట్టైయాన్)
ఉత్తమ దర్శకుడు (స్పెషల్ జ్యూరీ అవార్డ్) : పా రంజిత్ (తంగలాన్)




ఫేవరేట్ యాక్టర్ అవార్డ్ : అరవింద్ స్వామి

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written